వృద్ధులకు బాసటగా నిలవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

ఏలూరు అర్బన్ : ఈనెల 15వ తేదీ ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవ సదస్సుల్లో ఎక్కువ మంది పాల్గొని వృద్ధులకు బాసటగా నిలవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకునే ఒక ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. ఇది వృద్ధులపై వేధింపులు, నిర్లక్ష్యం, దుర్వినియోగం వంటి సమస్యలను గురించి తెలుసుకోవడానికి, పరిష్కరించుకోవడానికి ఒక మంచి అవకాశం కల్పిస్తుందన్నారు. జూలై 5వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 2025వ సంవత్సరంలోని రెండవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు.

బడికి వేళాయె

నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం
రెండు జిల్లాల్లో పాఠశాల విద్యార్థులు దాదాపు 5.52 లక్షలు
ఫీజులు, పుస్తకాల అధిక ధరలతో విద్యార్థుల తల్లిదండ్రులు విలవిల
9 రకాల స్కూళ్ల ఏర్పాటుతో మరింత గందరగోళం

ప్రజాశక్తి - భీమవరం

వేసవి సెలవులు ముగిశాయి. గురువారం బడిగంట మోగింది. దీంతో విద్యార్థులంతా బడిబాట పట్టారు. ఎండల తీవ్రత తగ్గడంతో పెద్దగా ఇబ్బంది లేని పరిస్థితి ఉంది. రెండు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు దాదాపు 4 వేలకుపైగా ఉన్నాయి. వీటిలో పశ్చిమగోదావరి జిల్లాలో 244 మోడల్ ప్రయిమరీ, 27 యుపి పాఠశాలలు, 186 ఫౌండేషన్ పాఠశాలలు, 730 బేసిక్ పాఠశాలలు, 244 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు, 34 ఉన్నత పాఠశాలలు, 233 హైస్కూళ్లు ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 1428 ప్రభుత్వ పాఠశాలలు, సుమారు 500కుపైగా ప్రయివేటు పాఠశాలలు మొత్తంగా రెండు వేలకుపైగా పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో సుమారు 5.52 లక్షల మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. అధికారికంగా ఈ నెల 12 నుంచి బడులు తెరుస్తున్నప్పటికీ ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తరగతులు ప్రారంభించాయి. ఎల్‌కెజికి సైతం రూ.20 నుంచి రూ.25 వేల ఫీజు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. యూనిఫాం, పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీ గురించి ఎంత చెప్పినా తక్కువే. దీంతో ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలను చదివించే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు పెనుభారంగా మారాయి. ప్రయివేటు పాఠశాలలపైన ప్రభుత్వ అజమాయిషీ లేకుండాపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు దాదాపు మూడు లక్షలకుపైగా ఉన్నారు. వీరంతా గురువారం నుంచి స్కూళ్లకు వెళ్లనున్నారు. సుమారు 4,85,291 పాఠ్యపుస్తకాలు పశ్చిమగోదావరి జిల్లాకు చేరుకున్నాయి. వీటితోపాటు విద్యా సామగ్రి కూడా అందుబాటులో ఉన్నట్లు, మిగిలిన పుస్తకాలు, విద్యా సామగ్రి త్వరలో రానున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అవి ఎప్పటికి అందిస్తారో వేచిచూడాలి.

నూతన విద్యావిధానం పేరుతో గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసింది. దీంతో పదేళ్లలోపు విద్యార్థులు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న హైస్కూళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో ఏజెన్సీ వంటి ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకు దూరమైన పరిస్థితి. మైదాన ప్రాంతాల్లో అంతదూరం రోజు పిల్లలను పంపించలేక ఇంటి దగ్గరకు బస్సు వస్తుందని చాలా మంది ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించారు. ఇది ప్రభుత్వ విద్యకు శరాఘాతంగా మారింది. దీనిపై ఉద్యమాల్లో ఎన్ని విమర్శలు వచ్చినా అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే విద్యా విధానంలో సంస్కరణలు తీసుకొస్తామని గొప్పగా చెప్పి అధికారం చేపట్టిన కూటమి గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం 117 జిఒ తీసుకొచ్చినప్పుడు ప్రాథమిక పాఠశాలలు, యుపి పాఠశాలలు, హైస్కూళ్లు వంటి మూడు రకాల పాఠశాలలు ఉండేవి. వీటితోపాటు ప్రభుత్వం ఫేస్ 2 తీసుకొచ్చి దాన్ని 12వ తరగతి వరకు పెట్టింది. ఈ ప్రభుత్వం మోడల్ ప్రయిమరీ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్, బేసిక్ స్కూల్స్, ఫేస్ హైస్కూల్ అని ఇలా 9 రకాల స్కూళ్లను తీసుకొచ్చి విద్యారంగంలో గందరగోళాన్ని సృష్టించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది.

ఇదిలా ఉంటే ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది. 21,531 మంది పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవ్వగా 17,695 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. ప్రభుత్వ షైనింగ్ స్టార్ పేరిట 119 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్, రూ.20 వేల చొప్పున ఆర్థిక సహకారం ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఏలూరు జిల్లాలోనూ ఆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అందించారు.

కన్పించని పాఠశాలల అభివృద్ధి జాడ

గత ప్రభుత్వం నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటివి చేపట్టింది. మొదటి దశ నాడు-నేడు పనులు విజయవంతంగానే సాగాయి. రెండో దశ పనుల్లో మాత్రం సరిగ్గా ముందుకు సాగలేదు. దీంతో రెండో దశ నాడు-నేడు పనులు మాత్రం అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో గత ప్రభుత్వం చేపట్టిన పనులన్నీ మరుగున పడ్డాయి. మన ఊరు-మనబడిలో భాగంగా పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాదవుతున్నా ఇప్పటి వరకూ తట్ట మట్టి కూడా వేయలేదు. దీంతో పాఠశాలల అభివృద్ధికి బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి ఏర్పడింది.

ఏడాదైనా పరిహా(రం)సమే..!

గతేడాది జులైలో పెద్దఎత్తున వరదలు
పశ్చిమలో 12,957 ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టం
రెండు జిల్లాల్లో రూ.11కోట్లు నష్టపరిహారం ఇవ్వాలని తేల్చిన అధికారులు
సెప్టెంబర్‌లో వర్షాలు, వరదలకు దెబ్బతిన్న పంటలకే పరిహారం అందజేత
ఏడాదవుతున్నా రైతులకు అందని జులై ప్రకృతి విపత్తు పరిహారం

ఏడాదిలో కూటమి అడుగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఏడాదైంది. ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం మాత్రం ఇంకా రైతులకు అందని దుస్థితి నెలకొంది. దీంతో రైతులు పంటల పరిహారం కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 2024 జూన్ 12న కొలువుదీరింది. ఏడాది పాలన పూర్తయ్యింది. ఈ కాలంలో ప్రకృతి వైపరీత్యాలకు జులై, సెప్టెంబర్‌లో పంటలు దెబ్బతినగా సెప్టెంబర్‌లో దెబ్బతిన్న పంటలకు మాత్రమే పరిహారం అందించి జులైలో దెబ్బతిన్న పంటల పరిహారం నేటికీ ఇవ్వని దుస్థితి నెలకొంది. దాదాపు ఏడాది గడుస్తున్నా దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వకపోవడంపై రైతుల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న కూటమి సర్కార్ అన్నదాతల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గతేడాది జులై మొదటి వారంలో భారీఎత్తున వరదలు ముంచెత్తాయి. దీంతో రైతులు పెద్దఎత్తున పంట నష్టపోయారు. నిబంధనల పేరుతో 33 శాతానికిపైగా దెబ్బతిన్న పంటలనే పరిగణనలోకి తీసుకుని పంటనష్టం అంచనాలు తయారు చేశారు. జులైలో వచ్చిన వరదలకు పశ్చిమగోదావరి జిల్లాలో 12,957 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఎకరాకు రూ.పది వేలు చొప్పున రైతులకు రూ.పది కోట్లు నష్టపరిహారం అందించాలని అధికారులు తేల్చారు. ఏలూరు జిల్లాలో పెదవాగుకు గండిపడి వేలేరుపాడు మండలంలో పెద్దఎత్తున పంటనష్టం జరిగింది. పొలాల్లో ఇసుక మేటలు పేరుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. నిబంధనల పేరుతో కోతలు విధించి 350 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు తేల్చారు. దాదాపు రూ.కోటి వరకూ రైతులకు పంట నష్టపరిహారం అందించాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. రెండు జిల్లాల్లో పంట నష్టపరిహారం కింద రూ.11 కోట్లు అందించాల్సిందిగా ప్రభుత్వానికి అధికారులు నివేదికలు సమర్పించారు. ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించలేదు. తర్వాత ఆగస్టు నెలలో సైతం జిల్లాలో పెద్దఎత్తున భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో 32 వేల ఎకరాల్లో నాట్లు వేసిన పొలాలు మునిగిపోగా, 1600 ఎకరాల్లో నారుమడులు పనికిరాకుండా పోయాయి. వరద నీరు తగ్గిన తర్వాత నిబంధనల పేరుతో పరిహారం రాదని తేల్చి రైతులకు అన్యాయం చేశారు. తర్వాత సెప్టెంబర్‌లో పెద్దఎత్తున పంటనష్టం వాటిల్లింది. దానికి సంబంధించిన పరిహారం మాత్రం వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ముందుగా జులైలో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదు. ఇస్తారా.. లేక ఇక ఇవ్వరా అనే అనుమానాలు రైతుల్లో నెలకొన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం వెంటనే అందించాలని రైతులు కోరుతున్నారు.

మామిడి, కోకో రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి

గడిచిన మే నెలలో విరుచుకుపడిన ఈదురుగాలులకు మామిడి పెద్దఎత్తున రాలిపోయింది. రాలిన పంటకు మార్కెట్లో కనీస ధర కూడా రైతులకు రాలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకుండా పోయింది. మామిడి ధర టన్ను రూ.13 వేల నుంచి రూ.ఏడు వేలకు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వకుండా కోకో కంపెనీలు రైతులను ఇబ్బందులకు గురిచేసినా ప్రభుత్వ స్పందన సరిగా లేకుండా పోయింది. కోకో రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్ముకున్నాక సమావేశాలు పెట్టి అంతర్జాతీయ మార్కెట్ ధర కాకుండా కిలో రూ.500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. మామిడి పంటను సైతం రైతులు ఎక్కువశాతం విక్రయించిన తర్వాత చర్యలు చేపట్టింది. ప్రభుత్వం రైతుల సమస్యలపై సరైన సమయంలో స్పందించడం లేదని, రైతులు అయినకాడికి పంటను అమ్ముకున్న తర్వాత నామమాత్రపు చర్యలు చేపడుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పంటల నాణ్యతపై దృష్టి పెట్టాలి

ఏ రైతుకు సమస్యొచ్చినా ప్రభుత్వం స్పందిస్తుంది
రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - దెందులూరు

రాష్ట్రంలో ఏ రైతుకు కష్టమొచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. పెదవేగి మండలం వంగూరులోని విజయగార్డెన్స్‌లో కోకో రైతులను కలుసుకుని వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రతిరైతూ పంటల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నాణ్యమైన పంటలకు అధిక ధర లభిస్తుందన్నారు. కోకో రైతులు ఎటువంటి ఆందోళనా చెందొద్దని, రైతుల వద్ద ఉన్న కోకో పంటను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాబోయే సంవత్సరం నుండి ఆయిల్‌పామ్‌కు గిట్టుబాటు ధర నిర్ణయం వంటి పాలసీని కోకో పంటకు కూడా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ కోకో పంటను రైతులనుండి పూర్తిగా కొనుగోలుకు చర్యలు తీసుకున్నామన్నారు. దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, హార్టికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీత, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రవికుమార్, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ పాల్గొన్నారు.

డ్రోన్‌ను పరిశీలిస్తున్న మంత్రి, ఎంఎల్ఎలు

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 పాలసీ

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం దుగ్గిరాలలో పి-4 విధానం కింద ఎంఎల్ఎలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభితో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి వంద గొర్రెలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పి.శ్రీనుకు వంద గొర్రెలు అందజేసి వాటిని ఒక సంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని, ఆ తర్వాత తిరిగి ఆ 100 గొర్రెలను వెనక్కిచ్చేలా, వాటిని మరో కుటుంబానికి అందించి వారి జీవన స్థితిని మెరుగుపర్చేందుకు చేసిన ఆలోచన అభినందనీయమన్నారు.

తొలకరి పలకరింపు

కైకలూరు పరిసరాల్లో భారీవర్షం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి కుండపోత వర్షం కురిసింది. సుమారు ఆరు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో మండలంలోని పల్లపు ప్రాంతాలు, గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. భారీ వర్షంతో జనజీవనం స్తంభించింది. పలు కాలనీల్లో మోకాల్లోతు నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నానావస్థలు పడ్డారు. పది రోజులుగా మండలంలో సార్వా సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు పొలాలను సిద్ధం చేసి విత్తనాలను వెదజల్లుతున్నారు. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షంతో పొలాలన్నీ నీట మునిగాయి. పొలాలన్నీ చెరువులను తలపించే రీతిలో మారాయి. దీంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు.

చెరువులను తలపిస్తున్న వరిచేలు

మండవల్లి: ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. రుతుపవనాల ప్రభావంతో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. సుమారు ఐదు గంటలసేపు విరామం లేకుండా కురిసిన వర్షపాతం 97.4 మిల్లీమీటర్లుగా నమోదైంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పంట పొలాల్లోకి నీరు చేరింది. పామర్రు-దిగమర్రు జాతీయ రహదారి 165పై కైకలూరు సందు వద్ద భారీస్థాయిలో వర్షపు నీరు నిలబడి చెరువును తలపించింది. వాతావరణం చల్లబడటంతో జనం సేదదీరారు. తొలకరి పలుకరింపుతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు.

ఎర్రకాల్వ మిగులు భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు ఆపాలి

మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలోని ఎర్రకాల్వ మిగులు భూముల్లో కొద్ది రోజులుగా సాగుతున్న మట్టి అక్రమ తవ్వకాలు నిలుపుదల చేసి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకట్రావు డిమాండ్ చేశారు. మిగులు భూముల్లో మట్టి తవ్వకాలు జరగకుండా మంగళవారం రాత్రి సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు రాత్రంతా కాపలా కాశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ టి.సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మిగులు భూముల్లో కొందరు నాయకులు యధేచ్ఛగా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మిగులు భూముల్లో పేదలు, దళితులు, గిరిజనులు ఎన్నోఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని, చిన్న, సన్నకారు రైతులు గొర్రెలు, మేకలు, పశువులను మేపుకుంటున్నారని వివరించారు. అయితే కొద్ది రోజులుగా ఎటువంటి అనుమతులూ లేకుండానే రాత్రివేళల్లో జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరం మీదుగా మధ్యాహ్నపువారిగూడెం సమీపంలో ఉన్న కాలవను పూర్తిగా మూసివేసి మట్టి తరలించుకపోతున్నారని, అడ్డు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తూ, అడ్డుకున్న వారిపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని, అక్కడక్కడా కందకాలు తవ్వకుండా ప్రభుత్వ అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సామాన్యులు ఇంటి అవసరాలకు మట్టి తోలుకుంటే కేసులు పెట్టి జరిమానాలు విధించే అధికారులు మట్టి మాఫియాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసి మిగులు భూములు పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సుధారాణి, నేతలు సిరివతుల సీతారామయ్య, దుర్గమ్మ, గాంధీ, మడకం కుమారి తదితరులు పాల్గొన్నారు.

వినతి అందిస్తున్న పేదలు

పోలీస్ స్టేషన్‌కు ఇళ్ల స్థలాలివ్వొద్దు

ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు మహిళల వినతి

ప్రజాశక్తి - మండవల్లి

పేదల ఇళ్ల స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని నిలుపుదల చేసి, మెరక చేసి పేదలు ఇళ్లు నిర్మించుకునేలా చేయాలని మహిళలు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను వేడుకున్నారు. ముదినేపల్లిలోని కళ్యాణ మండపంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మహిళలు ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కీర్తిశేషులు, మాజీ ఎంఎల్ఎ ఎర్నేని రాజారాం చందర్ ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పేరుతో 131 మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బడి, గుడి కమ్యూనిటీ హాలు, ఆటస్థలం వంటి అవసరార్థం 40 సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించి వెంటనే ఆ స్థలాలలో ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అందించాలని స్థల పట్టాలను గృహనిర్మాణ శాఖకు అప్పగించడం జరిగిందని ఆయనకు తెలిపారు. అప్పటినుంచి ఆ స్థలాల అభివృద్ధిపై ఎవరు పట్టించుకోలేదని ఆయన వద్ద వాపోయారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో పోలీస్ స్టేషన్ ఎలా నిర్మిస్తారంటూ తహశీల్దార్ గోపాల్‌ను ఆయన ప్రశ్నించారు. 20 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల మెరక కోసం పేదలు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతుంటే మీరు ఎందుకు పట్టించుకోలేదంటూ అడిగారు. సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు సుజాత, బుజ్జమ్మ, లక్ష్మీ, పద్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఎంపీకు వినతిని అందజేస్తున్న మహిళలు

ప్రజామోదయోగ్యమైన పాలన మాది

ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ నూర్జహాన్

ఏలూరు సిటీ : కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పరిపాలనలో ప్రజా అవసరాలను గుర్తించి, రోడ్లకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, రూ.12 కోట్ల అభివృద్ధి పనులు చేసి ప్రజా ఆమోదయోగ్య పరిపాలన చేస్తున్నామని ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన నేటితో సంవత్సరకాలం పూర్తి అవుతున్న సందర్భంగా ఏలూరు నియోజకవర్గంలో జరిగిన ప్రగతి తెలుపుతూ స్థానిక ఆర్ఆర్ పేట పార్కు వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి రూ.6 కోట్ల 17 లక్షలతో 97 పనులకు ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు. మరో రూ.6 కోట్ల 24 లక్షలతో 23 పనులకు శంకుస్థాపనలు జరిగాయన్నారు. ప్రజల మధ్యలో తిరిగినప్పుడు వారి వద్ద నుంచి తెలుసుకున్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ కార్పొరేషన్ పాలకవర్గం, కమిషనర్ సహకారంతో అందరూ కలిసికట్టుగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో జరిగిన ప్రగతిని ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు లోకేష్ అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు వెళ్తున్నారన్నారు. ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య నాయకత్వంలో మేయర్‌గా తాను, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు అందరూ కలసికట్టుగా నగర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులు రూ.38 లక్షలతో 19వ డివిజన్ సుందరయ్య కాలనీలో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసామన్నారు. ఈ సంవత్సర కాలంలో ఏలూరు నగరంలో రూ.12 కోట్ల 45 లక్షలు ఖర్చు చేసి 120 రోడ్లు, డ్రెయినేజీలు, రోడ్ల మరమ్మతులు, వాటర్ పైప్ లైన్ల లీకేజీలు, అన్నాక్యాంటీన్లు అభివృద్ధి చేశామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ.భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గ భవాని శ్రీనివాస్, ఎంఇఇ.సురేంద్రబాబు, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, కార్పొరేటర్లు ఎర్రంశెట్టి నాగబాబు పాల్గొన్నారు.

సాక్షి ప్రాంతీయ కార్యాలయంపై దాడి సరికాదు

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ఏలూరు అర్బన్: ఏలూరులోని సాక్షి ప్రాంతీయ కార్యాలయ ఫర్నిచర్‌ను తగలబెట్టిన ఘటన దురదృష్టకరమని, పత్రికా కార్యాలయంపై దాడులను తాము పూర్తిగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజురోజుకీ రాజకీయాలు నీచంగా తయారవుతున్నాయని, వ్యక్తిగతంగా దూషణలకు పాల్పడడం, కార్యాలయాలపై దాడులకు పూనుకోవడం హేయమైన చర్యలని ఆయన అన్నారు. కొన్ని ఛానల్స్‌లో డిబేట్స్ పేరుతో ఇష్టం వచ్చినట్లు కొందరు మాట్లాడే సంస్కృతిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఆయా ఛానల్ పైనే ఉందని తెలిపారు. డిబేట్స్‌లో మాట్లాడే వారు కూడా సమన్వయం పాటిస్తూ హుందాగా మాట్లాడాలని హితవు పలికారు. ఏది ఏమైనా ఇటువంటి సంఘటనల సందర్భంగా చట్టపరంగా, న్యాయపరంగా చర్యలు తీసుకోవాలి కానీ పత్రిక కార్యాలయాలపై దాడులకు పాల్పడటం తగదన్నారు. ఈ ఘటన వాస్తవాలు ఏమిటి, కారకులెవరు అనే విషయాలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలి : డిఇఒ

ఏలూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సూచనల మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలలు ఈనెల 12వ తేదీన పున్ణప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ సూచించారు. ఈమేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పాఠశాల ఆవరణ, తరగతి గదులు, కిచెన్ గదులు పూర్తిగా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. బస్సులు ఫిట్నెస్ కలిగి ఉండాలన్నారు. ఇటీవలి బదిలీలలో భాగంగా వెళ్లిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వద్ద ఉన్న అడ్మిషన్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, క్యాస్‌బ్యాక్, ఎండిఎం రిజిస్టర్లు నూతనంగా హాజరైన ఉపాధ్యాయులకు పూర్తిగా అప్పగించాలని, చార్జ్ అప్పగింత ప్రక్రియపై సంబంధిత తనిఖీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

పుస్తకాల అమ్మకం తగదు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్

ఏలూరు : పాఠ్యపుస్తకాల అమ్మకం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొలిక్కపోగు లెనిన్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పెదపాడు మండలం హనుమాన్ జంక్షన్ చైతన్య స్కూల్లో పుస్తకాల అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బుధవారం కార్పొరేట్ విద్యాసంస్థలను, చైతన్య విద్యాసంస్థలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు పేరుని అడ్డుపెట్టుకొని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులపైన భారం మోపి వేల, లక్షల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. ఒక జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో పుస్తకాల పేరుతో కోట్ల రూపాయల దోపిడీ చేస్తూ, అధికంగా ఫీజులు తీసుకుంటూ.. ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలను కూడా బలిగొంటున్నారని వాపోయారు. అయినప్పటికీ రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల శక్తులకు ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు కొమ్ముకాయడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యాసంస్థల్లో ఎలాంటి వసతులు లేకుండా కూడా అన్నీ మా వద్ద ఉన్నాయి, మా పాఠశాలలు గొప్పవని విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేసే విధంగా ఈరోజు చైతన్య, నారాయణ వంటి విద్యాసంస్థలు తయారయ్యాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జిల్లాలోని అన్ని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మనోజ్, మహర్షి పాల్గొన్నారు.

ఘనంగా ఏరువాక పౌర్ణమి

చింతలపూడి : వర్షాకాలం ప్రారంభాన్ని సూచించే జేష్ఠ శుద్ధ పౌర్ణమిని 'ఏరువాక పౌర్ణమి'గా జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం అని కిసాన్ అంగడి వ్యవస్థాపకులు మరకంటి గోపాలకృష్ణ తెలిపారు. మండలంలోని ఎండపల్లి గ్రామంలో బుధవారం ఉదయం కిసాన్ అంగడి బయో రిసోర్స్ సెంటర్, జాయింట్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించబడ్డాయి. అనంతరం 20 మంది ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో బి.నరసింహారావు, జి.ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

'షైనింగ్ స్టార్స్'కు అభినందన

జీలుగుమిల్లి: మండలంలోని పదో తరగతికి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు బుధవారం ఇటీవల జరిగిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపడంతో వారికి జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకున్నారు. వారిని బుధవారం బర్రింకలపాడులోని ఎంపిఎల్ హైస్కూల్ కార్యాలయంలో ఎంఎల్‌ఎ బాలరాజు అభినందించారు. మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాస్, పలు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌గా నాగరాజు బాధ్యతలు

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండల అభివృద్ధి విషయంలో తనకు పూర్తి అవగాహన ఉందని గతంలో ఇక్కడ విధులు నిర్వహించడమే అందుకు కారణమని తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.నాగరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసి బాధ్యతలు చేపట్టారు.

కూటమి ప్రభుత్వం విఫలం : సిపిఎం

ముసునూరు: కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముసునూరు సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపిలు కూటమిగా ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్, పల్లి పాము కుటుంబరావు, కంచర్ల రమేష్ పాల్గొన్నారు.

సమన్వయంతోనే గ్రామాలాభివృద్ధి : ఎంపిడిఒ

నూజివీడు టౌన్ : మండలంలో అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తేనే గ్రామాల సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని ఎంపిడిఒ చెన్నా రాఘవేంద్ర నాథ్ అన్నారు. బుధవారం ఆయన ఛాంబర్లో అధికారులతో ధాత్రి అధ్వ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ కార్యక్రమంపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ సేవ్యా నాయక్, ఎఓ ఎస్‌డబ్ల్యూ శ్రీనివాస్, ఎస్.అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా కె.గాయత్రి

ఏలూరు అర్బన్ : ఏలూరు తహశీల్దార్‌గా కె.గాయత్రి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహశీల్దార్ హోదాలో గతంలో ఇదే కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఆమెకు ప్రభుత్వం తహశీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా పలువురు కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

పెదవేగి సిఐగా రాజశేఖర్

ఏలూరు స్పోర్ట్స్ : పెదవేగి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానని సిఐ రాజశేఖర్ అన్నారు. ఏలూరు నగరంలోని పెదవేగి సర్కిల్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. 2009 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఈయన ఏలూరు రేంజ్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం పెదవేగి సర్కిల్ సిఐగా బాధ్యతలు చేపట్టారు.

జలజీవన్ ఒక జలయజ్ఞం : బొరగం

పోలవరం: ప్రజల మంచినీటి అవసరాలకు జలజీవన్ పథకం ఒక జలయజ్ఞమని ఎపి ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలో పలుచోట్ల జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ముందడుగు : మంత్రి

చాట్రాయి : గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే రహదారులు ఆ ప్రాంత అభివృద్ధికి చిహ్నంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం జనార్ధనవరం గ్రామంలో నాబార్డు నిధులు రూ.2 కోట్లతో చేపట్టనున్న జనార్ధనవరం-తుమ్మగూడెం రహదారి పునర్నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు.

కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి: వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చే క్రమంలో జిల్లాలో రూ.3.05 కోట్లతో 875 మంది రైతులకు వ్యవసాయ ఆధునిక పరికరాలు అందించామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జనార్ధనవరం గ్రామంలో నాగలితో పొలం దున్ని ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ప్రభు దీపిక

నూజివీడు టౌన్ : జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు విటిపెచ్ గ్రౌండ్స్‌కు చెందిన టి ప్రభు దీపిక ఎంపికైనట్లు పిడి డాక్టర్ వాకా నాగరాజు తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ చిత్తూరులో నిర్వహించిన ఎపి 3ఐ3 అండర్ 23 రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రదర్శనతో ప్రభు దీపిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయిందన్నారు. కొచ్చిలో ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించే జాతీయ పోటీలలో దీపిక ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు.

హెల్మెట్ తప్పనిసరి

ఆగిరిపల్లి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ఆగిరిపల్లి ఎస్ఐ కె.శుభశేఖర్ కోరారు. బుధవారం విజయవాడ-నూజివీడు వెళ్లు మెయిన్ రోడ్డులోని సింగన్నగూడెం బస్టాప్ వద్ద ఆయన వాహనదారులకు హెల్మెట్ ధారణ వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా డిఎస్‌సి

ఏలూరు అర్బన్ : ఉపాధ్యాయ నియామక పరీక్ష డిఎస్‌సి 2025 బుధవారం ఏలూరులో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పరీక్షకు మొత్తం 200 మందికి 197 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 180 మందికి 177 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. మొత్తం 380 మందికి 374 మంది హాజరు కాగా ఆరుగురు గైర్హాజరయ్యారు.

షాదీఖానా పున:నిర్మాణం చేపట్టాలని వినతి

కలిదిండి : స్థానిక బస్టాండ్ సమీపంలోని షాదీఖానా శిథిలావస్థకు చేరినందున పున్ణనిర్మాణం చేపట్టాలని ముస్లిం మైనారిటీ నాయకులు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను కోరారు. నియోజకవర్గంలోని ముదినేపల్లి వి ఐ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లో ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

నేడు పాఠశాలలు పున: ప్రారంభం

చాట్రాయి : వేసవి సెలవులు అనంతరం గురువారం పాఠశాలలు పున: ప్రారంభంకానున్నాయి. మండలంలోని 63 పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బాగ్స్ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వివిఎస్‌వి.బ్రహ్మాచారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

నూజివీడు టౌన్ : నూజివీడు పట్టణ పరిధిలోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ జెడ్‌పి హైస్కూల్ సర్వహంగులతో పున్ణ ప్రారంభానికి సిద్ధమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డివిఎల్ పుష్పలత తెలిపారు. పాఠశాలలో హెచ్ఎం పుష్పలత బుధవారం మాట్లాడుతూ 130 ఏళ్లకు పైగా గొప్ప చరిత్ర కలిగిన చారిత్రాత్మకమైన ఎస్ఆర్ఆర్ జెడ్‌పి బాయ్స్ హై స్కూల్ పున్ణ ప్రారంభానికి అన్ని హంగులు సిద్ధం చేసినట్లు చెప్పారు. పాఠశాల ఆవరణలోని భోజనశాల, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రం చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు : ఇఇ

ముసునూరు: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందని ఇఇ ఎ.సత్యనారాయణ, ఇఇ డి.విజయ కుమారి తెలిపారు. మండలంలోని రమణక్క పేట విద్యుత్ శాఖ సెక్షన్ పరిధిలోని రమణక్కపేట, సూరేపల్లి గొల్లగూడెం, అక్కిరెడ్డిగూడెం, చెక్కపల్లి, సూరేపల్లి, లోపూడి, గుళ్లపూడి, గుడిపాడు, వలసపల్లి, నత్తవారిగూడెం, ఎల్లాపురం గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్, విద్యుత్ ఆపరేషన్ విభాగం అధికారులు పైన పేర్కొన్న గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం రమణక్కపేట విద్యుత్ సబ్ సేష్టన్ కార్యాలయంలో జరిగిన తనిఖీలలో భాగంగా వివరాలు వెల్లడిస్తూ విద్యుత్ మీటర్ ఉన్నప్పటికీ ముగ్గురు వ్యక్తులు చౌర్యానికి పాల్పడినందుకు గాను వారికి రూ.18 వేల ఆపరాధ రుసుం వసూలు చేశారన్నారు. మరికొందరి ఇళ్ల విద్యుత్‌కు ఉన్న లోడుకంటే ఎక్కువ వాడుతున్న వారికి కూడా అపరాధ రుసుం వసూలు చేసిన్నట్లు తెలియజేశారు. ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే 9493174284 నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఆధ్వర్యాన బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి సంబంధిత అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పెన్షన్ సౌకర్యం మన రాష్ట్రంలో కూడా కల్పించాలని, అక్రిడిటేషన్ కమిటీలో ఎపిడబ్ల్యూజెఎఫ్, ఎపిడిజెఎలకు స్థానం కల్పించాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీలలో ఫెడరేషన్‌కు సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కెఎస్.శంకర్రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కె.బాలశౌరి, జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు, కార్యదర్శి పిఎన్‌వి.రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.రవికిరణ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కలపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చింతలపూడి : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్‌కి ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కోశాధికారి కె.నాగ చిన్నారావు వినతి పత్రాన్ని అందజేశారు. ఎపిడబ్ల్యూజెఎఫ్ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్‌ని వారి కార్యాలయంలో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిని అందజేశారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ రజిని, బాలస్వామి పాల్గొన్నారు.

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యాన బుధవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జర్నలిస్టుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని జిల్లా అధ్యక్షులు జబీర్, కార్యదర్శి హరీష్ తెలిపారు. బుధవారం ఉదయం పదిగంటల నుంచే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సమస్యలతో కూడిన వినతి పత్రాలు ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు అందించారన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో అధ్యక్షులు జబీర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద నినాదాలు చేసి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు కె.సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్‌కె.బాబ్జి, మిల్టన్, సతీష్, మౌనిక, సన్నీ, ప్రతాప్ పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : నూజివీడు పట్టణ పరిధిలో మండల తహశీల్దార్ కార్యాలయంలో పాత్రికేయులు వినతి పత్రం అందించారు. సీనియర్ జర్నలిస్ట్‌లు అలీ అబ్బాస్, డాక్టర్ కెబిఎం.రాజు, రుప్పా రామ్మోహన్ రావు, నీలా వన వేంకటేశ్వర్లు(వెంకట్), అబ్బ దాసరి వసంతరావు, బ్రహ్మం, ఎలిస్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: నూజివీడు డివిజన్ కార్యదర్శి నీలా వన వెంకటేశ్వర్లు(వెంకట్) ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ జి.పవన్‌కుమార్‌కు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో విలేకర్లు ఆర్‌విఎన్.రాజశేఖర్, మంగలపూడి నాగేశ్వరరావు, సంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ విద్యుత్

వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

ఏలూరు సిటీ : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో రూ.35 లక్షలతో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌ను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 10 వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, అనుబంధ శాఖల కార్యాలయాలు, మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు దశలవారీగా సోలార్ పానెల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. ఏలూరు మార్కెట్ యార్డ్ గుంటూరులోని మిర్చి యార్డులా పెద్దదని, నిమ్మకాయల పంట ఎక్కువగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, ఏలూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు

ముదినేపల్లి: ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులను ముదినేపల్లికి చెందిన రెండు పాఠశాలల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఏలూరులో జరిగిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఈ అవార్డులను విద్యార్థులు అందుకున్నారు. స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు బండి తీక్షణ్, యలమంచిలి చంద్రహాస్ కృష్ణ మంత్రి చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. వీటితోపాటు రూ.20 వేల నగదు బహుమతి, మెడల్స్‌తోపాటుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్‌వి.నాగరాజు, కరస్పాండెంట్ చిట్టూరి నితిన్, ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రిచే అవార్డు అందుకుంటున్న విద్యార్థి

భూములు లీజు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

మంచిలి గ్రూప్ దేవాలయములు - నండూరి వెంకమ్మ గారి సత్రం

మంచిలి గ్రామం మరియు అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9963045762

లీజు హక్కు ఇచ్చు నిమిత్తం దేవాదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం పాట, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ (821) ఉపసెక్షన్ (1) ప్రకారం మరియు జి.ఒ.యం.ఎస్. నెం. 369, తేదీ: 23-03-2003 ప్రకారం నిబంధనలకు అనుసరించి సదరు భూములు హక్కునకు వేలం పాట జరుపబడును. తేదీ: 23-06-2025 (సోమవారం ఆలయం వద్ద)

క్రమ సం.	దేవస్థానం - గ్రామం	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం గ్రామం	లీజు వివరం	వేలం పాట సమయం	పాట ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	55/2, 57/4	3.84	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000
2	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	314/4,3 316/2	3.21	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000
3	నండూరి వెంకమ్మ గారి సత్రం, మంచిలి	49	3.58	2024-25 టు 26-27	తేదీ:23-06-2025 ఉదయం గం॥ 10.00	5000	5,00,000

ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు ధరావత్తు చెల్లించటంతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ హామీగా ముందుగా చూపి, పాటలో పాల్గొని, ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్స్‌గా చెల్లించవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పని వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

ది.10-6-2025
గ్రామం: మంచిలి

కార్యనిర్వహణాధికారి
మంచిలి గ్రూపు దేవాలయములు, మంచిలి

భూములు లీజు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

శ్రీ రామేశ్వర & వేణుగోపాలస్వామి వారి టెంపుల్ - స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం

మంచిలి గ్రూప దేవాలయములు, అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, సెల్: 9963045762

లీజు హక్కు ఇచ్చు నిమిత్తం దేవాదాయ ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం పాట, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయ చట్టం సెక్షన్ (821) ఉపసెక్షన్ (1) ప్రకారం మరియు జి.ఒ.యం.ఎస్. నెం. 369, తేదీ: 23-03-2003 ప్రకారం నిబంధనలకు అనుసరించి సదరు భూములు హక్కునకు వేలం పాట జరుపబడును. తేదీ: 23-06-2025 (సోమవారం ఆలయం వద్ద)

క్రమ సం.	దేవస్థానం - గ్రామం	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం గ్రామం	లీజు వివరం	వేలం పాట సమయం	పాట ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	126	1.12	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	2000	2,00,000
2	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	29	7.08	2025-26 టు 27-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	10000	5,00,000
1	శ్రీరామేశ్వర & వేణుగోపాలస్వామివారి టెంపుల్ స్కిన్నెరపురం గ్రామం, అత్తిలి మండలం	171/1,2	7.56	2024-25 టు 26-28	తేదీ:23-06-2025 మధ్యాహ్నం గం॥ 2.00	10000	5,00,000

ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు ధరావత్తు చెల్లించటంతో పాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ హామీగా ముందుగా చూపి, పాటలో పాల్గొని, ఒక సంవత్సరం నగదు శిస్తు అడ్వాన్స్‌గా చెల్లించవలెను. మిగిలిన వివరములకు కార్యాలయం పని వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

ది.10-6-2025
గ్రామం: మంచిలి

కార్యనిర్వహణాధికారి
మంచిలి గ్రూపు దేవాలయములు, మంచిలి

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు, ప.గో.జిల్లా.

I.P.12/2024

Between:
శ్రీ కోనకళ్ళ నాగ శ్రీ అనంత్ ...పిటీషనర్
మరియు
శ్రీ బాదరవాడ పృధ్వీరాజు ...రెస్పాండెంట్ నెం.1

పిటిషనర్ తరపున దాఖలు చేసిన పబ్లికేషన్

To.
బాదరవాడ పృధ్వీరాజ్, S/o. లక్ష్మీనారాయణ కాళీ ప్రసాద్‌రాజు, R/o. గుండుగొలను గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా.

ఈ పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరు ది.25.09.2023న జరిగిన DOC No.7560 2వ రెస్పాండెంటుకు జరిపిన క్రయం రద్దు పరచవలసినదిగా కోర్టు వారిని కోరియున్నారు. కాని సదరు గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు బేటాలు దాఖలు చేసినను ఉద్దేశ్య పూర్వకముగా మీరు తీసుకొనుట లేదు. కావున రెస్పాండెంటు నెం.1 కు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు గ్రంథము నోటీసు నిమిత్తం **ది.25-06-2025** వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా కాని ప్లీడరు ద్వారా కాని హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారి చేయునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

బి.వి.అప్పారావు, బి.కుమార్,
అడ్వకేట్స్, ఏలూరు.

తేది.11.06.2025 సెల్: 9440188346, 94938 98181
స్థలం : ఏలూరు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు, ప.గో.జిల్లా.

I.P.11/2024

Between:
శ్రీ రుద్రపాక రాజశేఖర్ ...పిటీషనర్
మరియు
శ్రీ బాదరవాడ పృధ్వీరాజు ...రెస్పాండెంట్ నెం.1

పిటిషనర్ తరపున దాఖలు చేసిన పబ్లికేషన్

To.
బాదరవాడ పృధ్వీరాజ్, S/o. లక్ష్మీనారాయణ కాళీ ప్రసాద్‌రాజు, R/o. జాస్తి గ్రూప్‌హైస్, శ్రియ టవర్స్, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, వల్లూరు, ఏలూరు, ఏలూరు జిల్లా.

ఈ పై నెంబరు పిటీషన్‌లో పిటిషనరు ది.25.09.2023న జరిగిన DOC No.7560 2వ రెస్పాండెంటుకు జరిపిన క్రయం రద్దు పరచవలసినదిగా కోర్టు వారిని కోరియున్నారు. కాని సదరు గ్రంథములో ఎన్ని పర్యాయములు నోటీసు బేటాలు దాఖలు చేసినను ఉద్దేశ్య పూర్వకముగా మీరు తీసుకొనుట లేదు. కావున రెస్పాండెంటు నెం.1 కు యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు గ్రంథము నోటీసు నిమిత్తం **ది.25-06-2025** వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా కాని ప్లీడరు ద్వారా కాని హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారి చేయునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

బి.వి.అప్పారావు, బి.కుమార్,
అడ్వకేట్స్, ఏలూరు.

తేది.11.06.2025 సెల్: 9440188346, 94938 98181
స్థలం : ఏలూరు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.02/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
BOPPUDI ESWARA RAO
& Others **...Opponents**

Notice to Opponents 3

Sangadala Nirmala
W/o. K. Ravi Prasad, W/as Sr. Assistent DEO Office, R/o. D.No. 8-11, Road No.5, Dwaraka Nagar, B.D. Colony, Tangellamudi, Eluru, Eluru District **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.54/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
DHULIPUDI VENKATA SUBBARAO
& Others **...Opponents**

Notice to Opponents 4 & 5

Nalla Narayana, S/o. Limbaiah, R/o. Flat.No. E-3, Sangamitra Apartments, Komateswar, Nizamabad, Telangana State-503001 **(Opponent No.4)**

Dulipudi Venkata Ramarao, S/o. Ramesh, R/o. D.No. 21-22-14, Rice Colony, Ravvi Ammayya Nagar, Tenali,Guntur District. **(Opponent No.5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.31/2021

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
RAYAPATI NAGA SIROMANI
& Others **...Opponents**

Notice to Opponents 3

Ananthaneni Venkata Ratna Kumar
S/o. A. Satyanarayana,
R/o. D.No. 1-143, Gudipadu Road, Naidu Gudem, Pedapadu Mandal, Eluru District. **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.56/2022

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
PARASA KISHORE BABU
& Others **...Opponents**

Notice to Opponents 2 & 5

Mandadi Durga Bhavani, W/o. P. Kishore Babu, W/as Govt. Servent, R/o. D.No. 15-69, Near Tiruvuru Bus Stand, Pathapeta, Nuzvid, Eluru Dist - 521201 **(Opponent No.2)**

Somisetti Veera Venkata Satya Naga Prasanna, W/o. B. Pullarao, W/as Govt. Teacher, R/o. D.No. 12-69, Gandhi nagar, Nuzvid, Eluru Dist - 521202 **(Opponent No.5)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.03/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
VUKKUM NAGA VENKATA SYAM PRASAD
& Others **...Opponents**

Notice to Opponents 3 & 6

Tirumalasetty Purna ChandraKumar
S/o. Leela Madhava Ramu, R/o. D.No. 10-10, Gayatri Nagar, Near Brahmamgari Temple, Venkatapuram Panchayati, Eluru, Eluru District **(Opponent No.3)**

Saladi Anjaneya Prakash
S/o. Subba Rao Gupta, Occ: Business, R/o. D.No. 6D-4-21, Southern Street, Eluru, Eluru District **(Opponent No.6)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.56/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
BOPPUDI ESWARARAO
& Others **...Opponents**

Notice to Opponents 3 & 4

Sangadala Nirmala,
W/o. K. Ravi Prasad, W/as Govt. Servent, R/o. D.No. 8-11, Road No.5, Dwaraka Nagar, B.D. Colony, Thangellamudi, Eluru, Eluru District. **(Opponent No.3)**

Potla Nicholas,
S/o. P. Moges, R/o. D.No. 9-59, Jangam Street, Pulla, Bhimadolu Mandal. West Godavari District **(Opponent No.4)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.55/2024

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
PARASA KISHORE BABU
& Others **...Opponents**

Notice to Opponents 2 & 3

Mandadi Durga Bhavani,
W/o. P. Kishore Babu,
R/o. D.No. 15-69, Near Tiruvuru Bus Stand, Pathapeta, Nuzvid, Eluru Dist - 521201 **(Opponent No.2)**

Mattaperthi Srinivas,
S/o. M. Venkat Rao, W/s. FM-IV, Electrical department, R/o. D.No. 33-137/5, B. Colony, Near Sivalayam, Kondapalli, Ibrahimpatnam, N.T.R. Dist - 521228 **(Opponent No.3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, ELURU DISTRICT

A.A.C.F.No.29/2025

Between:
VIJEETA CHITS (ELURU) PVT. LTD.,
Represented by its Foreman,
NARINI GANGADHARA RAO, Eluru. **...Disputant**
AND
MADDIRALA RAVI
& Others **...Opponents**

Notice to Opponents 1, 3 & 6

Maddirala Ravi,
S/o. M. Krishna Murthy, W/as Principal, R/o. D.No. 7-201, Near Bus Stand, Sivalayam Back side, Jangala peta, Nuzvid, Eluru District **(Opponent No.1)**

Pothuraju Venkata Sita Rani,
W/o. Pamarthi Suman, R/o. D.No. 6-19 Annavaram Post, Annavaram Nuzvid Mandal, Eluru District **(Opponent No.3)**

Pamarthi Suman
S/o. Satyanarayana, W/as Correspondent, R/o. D.No. 6-19, Main Road, Opp Bujjamma Hotel, Annavaram Post, Annavaram Nuzvid Mandal, Eluru District **(Opponent No.6)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to **24-06-2025** for your appearance. So all of you are hereby requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, **on 24-06-2025 at 10-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)

Hearing Date: 24-06-2025

N.V. SATYANARAYANA,
Eluru Advocate
Date: 05-06-2025 Eluru